# వాస్తవం

డెయిలీ. కామ్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

గురువారం 28.05.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్టు హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# వారెవ్వా..వైభవ్

29 బంతుల్లో 97 పరుగులు

త్రుటిలో రికార్డు శతకం మిస్

కూల్చేసిన ఆర్చర్

ఎలిమినేటర్‌లో రాజస్థాన్ గెలుపు

సన్‌రైజర్స్ అవుట్

**ముల్లన్‌పూర్:** టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ (29 బంతుల్లో 5 ఫోర్లు, 12 సిక్స్‌లతో 97) విధ్వంసక ఇన్నింగ్స్‌కుతోడు పేసర్ జోఫ్రా ఆర్చర్ (3/58) నిప్పులు చెరగడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను రాజస్థాన్ రాయల్స్ నాకౌట్ చేసింది. బుధవారం ఏకపక్షంగా సాగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ 47 పరుగులతో గెలిచింది. శుక్రవారం జరిగే ఐపీఎల్ క్వాలిఫయర్–2లో గుజరాత్ టైటాన్స్‌తో రాజస్థాన్ అమీతుమీ తేల్చుకోనుంది. తొలుత రాజస్థాన్ 20 ఓవర్లలో 243/8 స్కోరు చేసింది. ధ్రువ్ జురెల్ (21 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 50) అర్ధ శతకం సాధించాడు. ప్రఫుల్ హింగే 3 వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో హైదరాబాద్ 19.2 ఓవర్లలో 196 పరుగులకే కుప్పకూలింది. నితీశ్ కుమార్ (38), సలీల్ అరోరా (35), ఇషాన్ కిషన్ (33) మినహా ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. జడేజా, సుశాంత్ మిశ్రా, బర్గర్ తలో రెండు వికెట్లు తీశారు. సన్‌రైజర్స్ పనిబట్టిన వైభవ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. భారీ హిట్టర్లున్న సన్‌రైజర్స్.. ఛేదనలో ఘోరంగా తడబడింది. ప్రత్యర్థి బ్యాటర్లు చెలరేగిన చోట.. పెవిలియన్‌కు క్యూ కట్టింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (0), హెడ్ (17)తోపాటు ఇషాన్‌ను కూడా అవుట్ చేసిన ఆర్చర్.. సన్‌రైజర్స్ బ్యాటింగ్ వెన్నువిరిచాడు. ఇన్నింగ్స్ రెండో బంతికే అభిషేక్ డకౌటైనా.. వన్‌డౌన్‌లో వచ్చిన ఇషాన్ ఎడాపెడా షాట్లతో స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. అయితే, మూడో ఓవర్‌లో రెండు సిక్స్‌లు, బౌండ్రీతో చెలరేగుతున్న కిషన్‌ను కూడా జోఫ్రా వెనక్కి పంపాడు. స్మరణ్ (1)ను బర్గర్ అవుట్ చేయగా.. ఐదో ఓవర్‌లో హెడ్‌ను ఆర్చర్ బౌల్డ్ చేయడంతో హైదరాబాద్ 57/4తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆదుకొంటాడనుకొన్న క్లాసెన్ (18)ను యశ్ ఎల్బీగా వెనక్కిపంపాడు. ఈ దశలో నితీశ్, సలీల్ ఐదో వికెట్‌కు 56 పరుగుల భాగస్వామ్యంతో ఆశలు రేపారు. కానీ, నితీశ్‌ను జడేజా.. కమిన్స్ (1)ను సుశాంత్ వెనక్కిపంపడంతో సన్‌రైజన్స్ 139/7తో ఓటమి అంచున నిలిచింది.



# 30న కర్ణాటకకు కొత్త సీఎం

నేడు సిద్ధరామయ్య రాజీనామా?

సాయంత్రం 3 గంటలకు గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన సీఎం

ముఖ్యమంత్రిగా డీకేకు అవకాశం



**బెంగళూరు, మే 27 :** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేడు గురువారం(మే 28) సాయంత్రం 3 గంటలకు తన పదవికి రాజీనామా చేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తన రాజీనామా సమర్పించడానికి గురువారం సాయంత్రం 3 గంటలకు ఆయన రాష్ట్ర గవర్నర్ తావర్ చంద్ గెహ్లాట్ అపాయింట్‌మెంట్ కోరినట్లు వర్గాలు తెలిపాయి. న్యూఢిల్లీలో మంగళవారం కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంతో జరిగిన ఉన్నత స్థాయి చర్చల అనంతరం ఊహించిన ఈ చర్య ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రి పదవిని చేపట్టడానికి మార్గం సుగమం చేయనున్నది. కాగా, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు సిద్ధరామయ్య తనకు చెప్పారని కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే ఆర్‌వీ దేశ్‌పాండే కూడా బుధవారం ధృవీకరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య అధికార పోరు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ మార్పు జరగనున్నది.కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మే 30న ప్రమాణం చేసే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి డీకేకు పార్టీ అధిష్ఠానం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చినట్లు తెలుస్తున్నది.

# మాపై ఏపీ పెత్తనమేంది?

ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై అక్రమ కేసులు సహించం

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే అరెస్టులా?

ప్రొఫెసర్ నాగేశ్వర్




**ఖైరతాబాద్, మే 27 :** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడిచినా ఇంకా ఆంధ్రా పెత్తనం కొనసాగుతున్నదని, ఇకనైనా అక్కడి నేతలు తమ వైఖరి మార్చు కోవాలని వక్తలు హితవు పలికారు. తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్ యాదవ్ అధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ ప్రొఫెసర్ నాగేశ్వర్ సంస్కారం ఉన్న వ్యక్తి అని, సినీనటులకు ఆయన విలువేం తెలుస్తుందని ప్రశ్నించారు. తెలంగాణలో ఇంకా ఆంధ్రా పెత్తనం కొనసాగుతున్నదని, ప్రస్తుతం రాజ్యాంగంలోని నాలుగు అంగాలు వారి చేతుల్లోనే ఉన్నాయని విమర్శించారు. ప్రస్తుత మంత్రివర్గంలోనూ అదే తంతు సాగుతున్నదని, సినీగాయకుడు బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని పెడుతూ, గద్దర్ విగ్రహాన్ని మాత్రం అడ్డుకుం టున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ పరిస్థితుల్లో మళ్లీ మరో ఉద్యమాన్ని నిర్మించాల్సి అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే ఏపీ ప్రభుత్వం అరెస్టులంటున్నదని, అరెస్టు చేస్తారనే భయం తనకు లేనందునే యాంటిసిపేటరీ బెయిల్‌కు దరఖాస్తు చేయలేదని ప్రొఫెసర్ నాగేశ్వర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు తాను అసెంబ్లీ మెట్లెక్కాను కానీ ఇంకా జైలు అనుభవం లేదని, ఇలాంటి ఓ కేసుతో అది తీరుతుందని భావిస్తున్నానని చెప్పారు. అయితే అరెస్ట్ చేసేందుకు ఇప్పటివరకు ఎవరూ తన ఇంటికి రాలేదని తెలిపారు.

# ప్రతీ గ్రామానికి టీ–ఫైబర్ నెట్

## కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, మే 27:** రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి, ఇంటికి హై–స్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం టీ–ఫైబర్ ప్రాజెక్టు వేగవంతంపై దృష్టి సారించింది. అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ (ఏబీపీ) కింద ఈ ప్రాజెక్టు అమలు చేయాలని అనుకుంటుంది. ఇందుకు సంబంధించి కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహా ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏబీపీ అమలు ప్రక్రియను సజావుగా ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకువెళ్లారు. ముఖ్యంగా కేంద్రంతో ఒప్పందాన్ని త్వరగా కుదుర్చుకోవడం, పెండింగ్‌లో ఉన్న నిధుల విడుదల వేగవంతంపై మాట్లాడారు. అలాగే మండలం నుంచి గ్రామ పంచాయతీ స్థాయిలో ఉన్న రింగ్ నెట్‌వర్క్ ఆస్తులను డిజిటల్ భారత్ నిధికి బదిలీ చ్ఛస విషయంలో స్పష్టమైన విధానం అవసరమని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి సింధియా రాష్ట్రానికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కాగా, ఈ ప్రాజెక్టులో రింగ్ ఆర్కిటెక్చర్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఒక మార్గంలో అంతరాయం ఏర్పడినా ప్రత్యామ్నాయ మార్గం ద్వారా సవలు నిరంతరం కొనసాగించేలా వ్యవస్థను రూపుదిద్దుతున్నారు. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కూడా నిరంతర హై–స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. మొదటి దశలో ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లో నెట్‌వర్క్



దెబ్బతిన్న 3,089 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీ పునరుద్ధరణ చేపట్టనున్నారు. ఈ క్రమంలో టీ–ఫైబర్ అమలుకు స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. టీఫైబర్ ప్రాజెక్ట్ విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఇప్పటివరకు రూ.3721.60 కోట్లు ఖర్చు చేశారు. అయితే ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్రం పలు అంశాలపై సూచనలు, అభ్యంతరాలు వ్యక్తం చేయగా.. రాష్ట్రం కేంద్రానికి పలు విజ్ఞప్తులు చేసినట్లు తెలుస్తోంది.

# సమస్యలను పరిష్కరించేవరకు పోరాడుదాం





వాస్తవం : ఎల్లారెడ్డిపేట
ఎంతోకాలంగా వీ ఏ ఓ (సి ఏ) గా విధులని నిర్వహిస్తూ సమస్యల మీకు కపోరాటం చేస్తే రాజకీయ పార్టీలు ఎన్ని లేని ప్రేమను చూపిస్తున్నాయి ?ఇవన్నీ మీకు తెలుసు గతంలో బిఆర్ ఎస్ పార్టీ ఎంత ఇబ్బందులకు గురిచేసిందో మీకు తెలుసు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఎన్నో వాగ్దానాలు చేసింది ఏ ఒక్కటైనా అమలు ఇచ్చారా.మిరు బాగా ఆలోచించండి ?ఈరోజు టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకొని మజ్జిగ పాకెట్లతో ముందుకు వచ్చి సంఘీభావం తెలిపారు. సంతోషం అదే కవితతో టీఆర్ఎస్ అధ్యక్షురాలు నేను మీకు అండగా ఉంటున్న మీ వెంటనేను శరవాణిలో మాట్లాడించిన ట్లు ఉంటే బాగుండేది. ఎక్కడికైనా వస్తా మీతో నేను ఉంటా అని ఉంటే బాగుండేది.చలో అసెంబ్లీ రేవంత్ రెడ్డి ముట్టడిదామని ఇక్కడ ఉన్న .నాయకులు.ఒక్కరూ హామీ ఎందుకు ఇవ్వలేదు రాజకీయ రాజకీయం కోసం కాదాబాగా ఆలోచించండి ఎవరో వస్తారు ఏదో చెప్తారు ఏం చేయాలని తెలుసు. ఏ పార్టీ మోసం చేస్తుంది ఏ పార్టీ మిమ్ములను హింసిస్తుంది ప్రభుత్వాన్ని ఓడ కొట్టాలన్న ప్రభుత్వాన్న ఊ గెలిపియ్యాలన్న మీ చేతుల్లో ఉంది దయచేసి వీ ఏ ఓ .లారా బాగా ఆలోచించి ప్రతి నిర్ణయం మీ నిర్ణయమేఊ ఉండాలి ఎవరో వస్తారు ఏదో చెప్తారు మీరు వినండి మీనిర్ణయం మీరు తీసుకోండి ఎన్నికలు ఉన్నాయి కదా అని కొత్త పార్టీ పెట్టాం కొరకు మాత్రమే కవిత ఎన్ని అక్రమాలు కేసుల్లో ఇరుక్కున్నది అందరికీ తెలుసు ఈరోజు వి ఏ ఓ మద్దతు తెలుపుతాము అని కొంత మంది అచ్చి మీ ముందు సానుభూతి తెలిస్తే కవిత తోటి ఎందుకు చెప్పించలేకపోతున్నారు టిఆర్ఎస్ పార్టీ వచ్చి మీ ముందు ధర్నాలు కూర్చుంటే ఆరోజు సీఈఓ లారా బాగా ఆలోచించండి. అప్పటి కెసిఆర్ అవుట్సోర్సింగ్ఉండదు అందరిని పర్మినెంట్ చేస్తా అన్నది కేసీఆర్ కాదా? ఎక్కడ పోయాడు కనీసం ఒక్క మాటైనా మాట్లాడాడ ఈరోజు మీ ముంగట గచ్చి మేమేదో మద్దతిస్తున్నాం మా పార్టీ మీకే మద్దతు అంటే మీరు ఎలా నమ్ముతారు బాగా ఆలోచించండి రాబోయే రోజులు ఈ చేతులు ప్రభుత్వం ఉంటుంది ప్రభుత్వాన్ని కూల్చాలన్న ప్రభుత్వాన్ని గద్దెనిమిదించాలన్న మీ చేతులే మహిళా లోకం చేతు లో ఉంటుంది మహిళల బానిసలు కాకూడదుసల్లా ప్యాకెట్లకు వాటర్ ప్యాకెట్లకు లొంగకండి ఒక రాజకీయ నాయకుడు ఒక హుందాతనంగా ఉండాలి అప్పుడే రాజకీయ నాయకుడిగా ఎదుగుతాడు రాజకీయ ముసుగులో రాజకీయ పబ్బం కడుక్కోవడానికి మాత్రమేవీ. . చలో హైదరాబాద్ కార్యక్రమం పెట్టండి అసెంబ్లీ ముట్టడి చేద్దాం రేవంత్ రెడ్డిని ప్రభుత్వాన్ని గద్ద దింపుదాం.మన సమస్యల కొరకు మొట్టమొదటి లాటి కానీ తూటా కానీ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా మిరియాల కార్ శ్రీనివాస్ అధ్యక్షుడిగా మీకు సంపూర్ణ మద్దతుగా నేను ఉంటానని నా మనస్ఫూర్తిగా హామీ ఇస్తున్నాను దుర్మార్గులను నమ్మకండి. మీరు తలుచుకుంటే చెయ్యలేని పని అంటూ ఏదీ లేదు మండలం జిల్లా రాష్ట్రం ఒక్కటైతే తెలంగాణ ప్రభుత్వం తలతించుకోవాల్సిందే హక్కులు సాధించుకునే వరకు పోరాటం చేయవలసింది మీ జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు మీరియల్ కార్ శ్రీనివాస్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాను జై తెలంగాణ జై జై తెలంగాణ జై జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి.

## లారీ డ్రైవరును కొట్టిన కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ బాప గౌడ్ డ్రైవర్‌కు క్షమాపణ చెప్పాలి



వాస్తవం : చెన్నూర్ ఆర్సి
తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మాసాని రమేష్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ బాపగౌడ్ లారీ డ్రైవర్ను కొట్టాడంటూ లారీ డ్రైవర్ల ఆందోళన నిన్న సాయంత్రం చెన్నూరు మండలంలోని నాగపూర్ కు వెళ్తున్న లారీని ఆస్నాద వద్ద అడ్డుకొని లారీ డ్రైవర్ను కొట్టాడంటూ డ్రైవర్ల ఆరోపణ ...తక్షణమే అరెస్టు చేయాలి అని డిమాండ్ చేస్తున్న తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ లేదంటే ఆందోళన చేపడతామని లారీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ హెచ్చరించారు. ఇప్పటికే గోదాముల వద్ద వరి ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోలేక రైతులు ఇబ్బంది పడుతుంటే ఈ మండల ప్రెసిడెంట్ బాప గౌడ్ ఒక హోదాలో ఉండి డ్రైవర్ కొట్టడం సిగ్గుచేటు.అనేది అవసరమైతే మంచితనంతో బతిమిలాడి డ్రైవర్లతో పని తీసుకోవడం చేయాలి డ్రైవర్ లేనిదే నీకు ఏది ట్రాన్స్ పోర్ట్ జరగదు ఇది గుర్తుపెట్టుకోండి. డ్రైవర్ చేయి చేసుకోవడం కొట్టడం.కరెక్ట్ కాదని గాయపడ్డ లారీ డ్రైవర్ కు హాస్పిటల్ ఖర్చులు క్షమాపణ చెప్పాలని లారీ అసోసియేషన్కు డిమాండ్ చేస్తున్నాం. ఐ ఎఫ్ టి యు అనుబంధం అయినటువంటి తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ మేమున్నామంటూ నాయకులు. మాసాని రమేష్.

## సింగరేణిలోకి కవిత సేన ఇందారంలో జెండా గద్దెకు భూమిపూజ



వాస్తవం : జైపూర్
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అధ్యక్షురాలిగా ఉన్న తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా సింగరేణి గని ప్రాంతంలో రెపరెపలాడనుంది. చెన్నూర్ నియోజకవర్గం జైపూర్ మండలం ఇందారంలోని IK-1A OCP గని సమీపంలో పార్టీ జెండా గద్దె నిర్మాణానికి మంగళవారం భూమిపూజ చేశారు. చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి రాజశేఖర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. కవితమ్మ ఆదేశాలతో కార్మిక క్షేత్రంలోకి" ఈ కార్యక్రమానికి స్టేట్ అబ్జర్వర్ మంచాల వరలక్ష్మి, స్టేట్ హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ ముఖ్య అతిథులుగా హా జరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. "పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు సింగరేణి ప్రాంతంలో పార్టీని బలోపేతం చేస్తున్నాం. కార్మికులు, రైతులు, మహిళల సమస్యల పరిష్కారమే మా పార్టీ ప్ర ధాన అజెండా. ప్రతి గనిపై మా పార్టీ జెండా ఎగురవేస్తాం" అని స్పష్టం చేశారు.పెద్ద సంఖ్యలో హాజరైన నేతలు కార్యక్ర మంలో మంచిర్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి ఐద ప్రశాంత్, నేతకానీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కే నేత, ఎమీా శ్రీరాం పూర్ ఏరియా నాయకుడు అనిల్ రెడ్డి, IK-1A పిట్ సెక్రట రీ చిర్రం సాయి, మంచిర్యాల నాయకుడు రఘు వరన్‌తో పాటు పెద్ద సంఖ్యలో సింగరేణి ఎమీా కార్యకర్తలు, పార్టీ శ్రేణు లు పాల్గొన్నారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్ని కల్లో పార్టీ అనుబంధ సంఘం గెలుపు కోసం కృషి చేస్తామని ప్రకటించారు.

## చెన్నూరు లారీ డ్రైవర్ తిరుపతి ఆవేదన




వాసవం : చెన్నూర్ ఆర్సి
మార్కెట్ యాడ్‌లో జరిగే లారీ 24 గంటలు అయినా ఖాళీ అవుతలేదని వివేక్ వెంకటస్వామి, మైనింగ్ శాఖ మంత్రికి మా డ్రైవర్లను పట్టించుకోని మాకు మేలు చేయాలని కోరుతున్నాము ఎవరు పట్టించుకుంటలేరని .లారీ డ్రైవర్ తిరుపతి ఆవేదన మార్కెట్ యార్డులో రెండు రోజులు మూడు రోజులు. మా లారీలు నిలబెట్టుకుని ఉంటే ఫైనాన్సు కట్టలేక పోతున్నాము ఫైనాన్స్ వాళ్ళు ఒక్క నెల దాటితే వడ్డీలకు వడ్డీలు వేసి మా ప్రాణాలు తీసుకున్నారు మా ఇళ్లళ్లకు వచ్చి నానా ఇబ్బందులు పడుతున్నారు కట్టలేని పరిస్థితి మాకు ఎదురైతుంది. మా గోడు ఎవరికి చెప్పుకోవాలి అర్థమవుతలేదుమాకు తొందరగా లారీలు ఖాళీ చేయవలసిందిగా కోరుతున్నాము. కనీసంవాటర్ పెట్టడం లేదు 45 48 డిగ్రీల ఎండ కాస్తున్న మేము రైతుల కోసం కష్టపడుతున్నాను మేము కష్టపడ్డ కానీ మమ్మల్ని పట్టించుకునే నాథుడు లేడు ఫైనాన్సులు వెళ్లక ఎంత కష్టమైనా కష్టపడదామనుకుంటే. మాకు యాడ్ లలో రెండు మూడు రోజులుగా బండి నిలిపివేయడం జరుగుతుంది ఈ విధంగా నిలిపివేయడం వల్ల. మేము ఫైనాన్స్ 15 వేల. నుంచి 30 వేల వరకు నెలకు మేము ఫైనాన్స్ కట్టేది ఉంటుంది. మేము ఎలా ఫైనాన్స్ కట్టుదు మీరే చెప్పండి అందుకుగాను ఎండలకు చాలా ఇబ్బంది అవుతుంది. తొందరగా అన్లోడింగ్ అవుతే మాకు. ఒక ట్రిప్పు ఎక్కువ పడుతుంది. మా ఫైనాన్స్ కష్టాలు కూడా కష్టపడ్డందుకు. తీరుతాయి రైతులకు కూడా మేలు చేసిన వాళ్ళం అవుతామని మేము కోరుకుంటున్నాం లారీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ చెన్నూర్.

# బాధిత కుటుంబాలకు అండగా సర్పంచ్ శేఖర్



వాస్తవం : ఇల్లంతకుంట

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లి గ్రామంలో మంగళవారం కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా పలువురు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. భారీ గాలులకు కొన్ని ఇళ్ల పైకప్పులు కొట్టుకుపోవడంతో బాధిత కుటుంబాలు నిరాశ్రయులుగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న పత్తికుంటపల్లి సర్పంచ్ జుట్టు శేఖర్ మానవత్వం చాటుతూ తన స్వంత ఖర్చులతో బాధిత కుటుంబాలకు సహాయం అందించారు. బుధవారం గ్రామంలోని 5 నిరాశ్రయ కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం తో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జుట్టు శేఖర్ మాట్లాడుతూ, అకాల వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాధితులు ధైర్యంగా ఉండాలని సూచించారు, గ్రామం లో ని పేద వారికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ చేసిన సహాయానికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మనోహర్ రెడ్డి, వార్డు సభ్యులు రాజమణి ,అభిలాష్, రవి, పూజ నరేష్, పావణి. భారతి, గ్రామ కార్యదర్శి సాయి సుధ, తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోళ్లు, తరలింపులో వేగం పెంచాలి

## వాహనాలు, హమాలీల సంఖ్యను పెంచాలి

## వరి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్' టెలీ కాన్ఫరెన్స్



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, తరలింపులో మరింత వేగం పెంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, మిల్లులు, గోదాంలలో అన్ లోడింగ్ వేగవంతం చేసి నిల్వ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్' బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం కొనుగోళ్లు, మిల్లుల్లో అన్ లోడింగ్ పై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. మిల్లుల వారీగా లక్ష్యం మేరకు ధాన్యం అన్ లోడింగ్ చేయాలని స్పష్టం చేశారు. కొనుగోళ్ల శాతం పెరిగేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న బస్తాలను వెంటనే మిల్లులు, గోదాములకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గన్నీ బ్యాగులు, కొనుగోలు కేంద్రాల్లో చేస్తున్న ట్యాబ్ ఎంట్రీ, తదితర వివరాలు ఆరా తీశారు. కొనుగోళ్ళు పూర్తయిన కేంద్రాల నుంచి వాహనాలు, హమాలీలను అపరెల్ పార్క్ కు పంపించి, అన్ లోడింగ్ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, వాహనాలను ఇతర కేంద్రాలను తరలించాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా కొనుగోళ్ళు సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# దాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

## మిల్లర్లకు కలెక్టర్ హైమావతి ఆదేశం



వాస్తవం : మద్దూరు

మద్దూరు(చేర్యాల)మిల్లుల్లో వరిధాన్యం దిగుమతి ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు. బుధవారం చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలోని శివ సాయి బాలాజీ రైస్ మిల్, ముస్యాల గ్రామ శివారులోని శ్రీ రేణుక బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీలో దిగుమతి ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లుల్లో దాదాపు 30 వాహనాల ధాన్యం దిగుమతికి సిద్ధంగా ఉందని , మిల్లులో దిగుమతి జాప్యం కారణంగానే కొనుగోలు కేంద్రాలకు లారీల కొరత ఏర్పడుతోందని తెలిపారు. వెంటనే ఎక్కువ దిగుమతి పాయింట్లు ఏర్పాటు చేసి వాహనాల దిగుమతిని వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో స్థానిక హమాలీలను సమకూర్చుకుని కొనుగోలు కేంద్రాల్లోనే లోడింగ్ పూర్తిచేస్తే మిల్లుల్లో ఆలస్యం కాదని తెలిపారు. ధాన్యం నిల్వకు అదనపు గోదాములను అన్వేషించే బాధ్యతను తహసీల్దార్ చూసుకోవాలని ఆదేశించారు. ధాన్యం దిగుమతి కాగానే మిల్లర్లు అక్నాలెడ్జ్‌మెంట్, ట్రక్ షీట్ జనరేట్, ఓపీఎంఎస్ అప్‌లోడ్ ప్రక్రియలను పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

# అకాలవర్షంతో అన్నదాత ఆగమాగం



వాస్తవం : అందోల్

అకాల వర్షంతో అందోలు లోని అన్నదాతలు ఆగమాగం అయ్యారు. ఆరుగాళ్ళం కష్టించి పండించిన వరి ధాన్యం చేతికి వచ్చే టైం లో అకాల వర్షం ధాటికి తడిసి ముద్ద అయిపోయింది. బుధవారం అర్ధరాత్రి నుండి కురిసిన భారీ వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. ఎప్పుడు లేనట్టుగా ఈసారి కొనుగోలు కేంద్రాల్లో అధికారుల జాప్యం వల్ల లారీల కొరత వల్ల వడ్లు ధాన్యం కేంద్రాల్లోనే ఉండిపోవడంతో వర్షం దాటికి పాడైపోయింది. మండల పరిధిలోని ఆందోల్, మాసంపల్లి, పోతిరెడ్డిపల్లి, డాకూర్, లాంటి గ్రామాలలో ధాన్యం తడిసి ముద్ద అయిపోయింది. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పబ్లిక్ టాయిలెట్స్‌ని ఏర్పాటు చేయండి




వాస్తవం : మోత్కూర్

ఆధ్వర్యంలో ఈరోజు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పాత బస్టాండు మరియు అంబేద్కర్ చౌరస్తా సమీపంలో పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నందున పబ్లిక్ టాయిలెట్స్ ను శాశ్వత పరిష్కారం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య మరియు మున్సిపల్ కమిషనర్ సతీష్ గారికి మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనేపు వెంకట్, గీత పని వాళ్ళ సంఘం జిల్లా అధ్యక్షుడు ,చాపల అంజయ్య, మండల పార్టీ సహాయ కార్యదర్శి పులకరంమల్లేష్, పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య సహాయ కార్యదర్శి గొలుసుల యాదగిరి, సిపిఐ సీనియర్ నాయకులు తాడూరు లక్ష్మీ నరసయ్య, నిల్గొండ అశోకు పెండెం వెంకటేశ్వర్లు ,ఎడ్ల ఆనంద్, కనుకు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చామల కిరణ్ కుమార్ రెడ్డిని నియమించాలి

## ఎండి సమీరుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్



వాస్తవం : మోత్కూర్

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి చామల కిరణ్ సమర్ధ నాయకుడని మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సమీరుద్దీన్ అన్నారు. యూత్ కాంగ్రెస్ స్థాయి నుంచి రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ ప్రజల నాయకుడిగా ఎదిగారని తెలిపారు. భువనగిరి ఎంపీగా ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ గ్రామస్థాయి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలతో ముఖాముఖి కార్య క్రమాలు నిర్వహిస్తూ వారి సమస్యలను తెలుసుకుని పరి ష్కార దిశగా కృషి చేస్తు న్నారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ధైర్యంగా ప్రశ్నించి ప్రజలకు నిజాలు తెలియజేసిన నాయకు డు చామల కిరణ్ కుమా ర్ రెడ్డి గారే నని తెలిపారు. ప్ర స్తుతం కూడా బీజేపీ ప్రభు త్వం తీసుకుం టున్న ప్రజావ్యతి రేక విధానాలను ప్రశ్నిస్తూ పార్టీ బలోపేతా నికి కృషి చేస్తు న్నారని చెప్పారు. యువతలో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెం చుతూ రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు సంపా దించుకున్న నాయకుడిగా ఆయన ఎదిగార ని అన్నారు. అలాంటి ప్రజా నాయకుడిని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్‌గా నియమిస్తే పార్టీకి మరిం త బలం చేకూరుతుందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పా ర్టీని మరింత బలోపేతం చేయగల సామర్థ్యం చామల కిర ణ్ కుమార్ రెడ్డికి ఉందని ఎండి సమీరుద్దీన్ పేర్కొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు చర్యలు తీసుకోవాలి

వాస్తవం : కాటారం

కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన "రైతు గోస -- బీజేపీ భరోసా" కార్యక్రమానికి విచ్చేసిన బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మంథని నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డికి విద్యార్థి నాయకుడు అందె అభిలాష్ విశ్వకర్మ వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో రూ.9 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. బకాయిలు విడుదల కాకపోవడంతో ప్రైవేట్ కళాశాలలు సర్టిఫికెట్లు నిలిపివేయడం, హాల్ టికెట్లు ఇవ్వకపోవడం, పరీక్షలకు అనుమతించకపోవడం వంటి చర్యలకు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులు కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించిన ఆయన, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను అసెంబ్లీలో బలంగా ప్రస్తావించి ప్రభుత్వం స్పందించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలను కోరారు.



# మద్దూరులో ఘనంగా నెహ్రూ వర్ధంతి వేడుకలు




వాస్తవం : మద్దూరు

భారత తొలి ప్రధాని, ఆధునిక భారత నిర్మాత స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ కూడాలి వద్ద నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి ఘనంగా నివాళులు అర్పించారు.దేశానికి నెహ్రూ చేసిన సేవలను, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు,శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన వేసిన పునాదులను నాయకులు గుర్తుచేసుకున్నారు. నెహ్రూ ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ నేతలు, నూతన సర్పంచులు, నూతన వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ డైరెక్టర్లు, మాజీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద బీఆర్ఎస్ నేతల నిరసన

వాస్తవం : మద్దూరు

మండలంలోని ధర్మరం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ మండల నాయకులు బుధవారం సందర్శించారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు.వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రంలో కుప్పలు కుప్పలుగా పోసిన ధాన్యం ముందు నిలబడి నిరసన వ్యక్తం చేసారు అనంతరం రైతులతో మాట్లాడారు.వర్షానికి తడిసిన వడ్లను ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, తడిసిన ధాన్యానికి కూడా మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులు రాత్రింబవళ్లు కల్లాల్లో కాపలా కాస్తూ అవస్థలు పడుతున్నారని, అధికారులు వెంటనే స్పందించి వడ్ల కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని డిమాండ్ చేసారు.లేని యెడలా రైతులతో రోడ్ల పైకి వచ్చిపెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేక సంతోష్,దూల్మిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి,మాజీ ఎంపిపి సుమలత మల్లేశం,లద్నూరు సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు,మాజీ సర్పంచులు జీడికంటి సుదర్శన్,ఊట్ల రవీందర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# రెండో రోజుకు చేరుకున్న వీవోఏ నిరవధిక సమ్మె




వాస్తవం : ముప్కాల్

తెలంగాణ ఐకేపీ వీవోఏ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకుంది. బుధవారం రోజు మండల అభివృద్ధి కార్యాలయం ముందు సమ్మె కొనసాగింది. సమ్మెలో భాగంగా ఐకేపీ వీవోఏల అధ్యక్షురాలు లోహిత మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీసం వేతనం రూ.26 వేలు అందజేయాలని కోరారు. సాధారణ, ఆరోగ్య భీమా రూ.20 లక్షల రూపాయల వరకు వర్తింపజేయాలని, అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు లోహిత, కార్యదర్శి రాధిక, కోశాధికారి విజయ, మండలంలోని ఆయా గ్రామాల వీవోఏలు తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క

## 27వ వర్ధంతి సందర్భంగా జేఏసీ నాయకుల ఘన నివాళి

వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో మలి దశ తెలంగాణ ఉద్యమ అమరురాలు, తెలంగాణ జనసభ అనుబంధ సంఘం అయిన తెలంగాణ కళాసమితి రాష్ట్ర కో కన్వీనర్, తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 27వ వర్ధంతిని బుధవారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఘనంగా జరుపుకుని నివాళులు అర్పించారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ కళాసమితి రాష్ట్ర కో కన్వీనర్ గాబెల్లి లలితక్క పనిచేసి చంద్రబాబు ప్రభుత్వం లో 17ముక్కలుగా నరకబడిందన్నారు.లలితక్క అమరత్వంతో తెలంగాణ ఉద్యమం బలపడిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ... బెల్లి లలితక్క గొల్ల కుర్మ డోల్ దెబ్బ రాష్ట్ర బాధ్యులు గా ఉంటూ తెలంగాణ లోని అన్ని గ్రామాల్లో పర్యటన చేసి తమ హక్కులు కాపాడుకోవాలి అని గుర్తు చేస్తూ ఐక్యత గా ఉండాలని గుర్తుచేశారు. అదేవిధంగా గుట్కా, సారా కు వ్యతిరేకంగా సంఘాలను ఏర్పాటు చేసిందన్నారు. వ్యభిచారం కు వ్యతిరేకం గా పోరాటం చేసిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో కన్వీనర్ డ్యాగల సారయ్య మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో బెల్లి లలితక్క పాత్ర అమోఘం అని,ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం లో న్యాయం జరగాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ గురించి చర్చించి, కొన్ని తీర్మాణాలు చేసారు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి జేఏసీ చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమం లో హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్మన్ దండి లక్ష్మి, కౌన్సిలర్ గాదెపాక రవీందర్ సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు కేడం లింగ మూర్తి,బీఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్రాంరెడ్డి, సీపీఐ నాయకులు గడిపే మల్లేష్, స్ఫూర్తి క్లబ్ అధ్యక్షుడు పందిళ్ల శంకర్, బసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,బండి పుష్పరాజ గోపాల్ రావు ,ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, మెతుకు కొమురయ్య, నాంపల్లి సమ్మయ్య, పొసకుల సుధాకర్, ఏనుగు మల్లారెడ్డి, అబ్బరబోయిన రవీందర్, ఎదులాపురం తిరుపతి, రాంచంద్రం, సుద్దాల చంద్రయ్య, ఆకుల వెంకట్, మల్లికార్జునరెడ్డి , కన్నోజు రామకృష్ణ, శేషు, రవీందర్ గౌడ్,భాస్కర్ నాయక్,ఏడబోయిన తిరుపతి రెడ్డి, మండల జంపన్న, మండల సురేందర్, చెప్యాల ప్రకాశ్, వేముల జగదీశ్, మురళి,తొందూరి ఎల్లయ్య,ప్రవీణ్, కుమారస్వామి,రావుల రమేష్,జగదీశ్వర్, కొంరెల్లి, పత్తేమ్ రమేష్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.




జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# వరి ధాన్యం నానిన మొలకెత్తిన చివరిగింజ వరకు కొనుగోలు చేస్తాం

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలో రైతులు ఆందోళనలకు గురికావద్దు సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే అకాల వర్షాలకు వరి ధాన్యం నానిన మొలకెత్తిన చివరిగింజ వరకు ప్రభుత్వ బాధ్యతగా కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళనలకు గురికావద్దని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి అన్నారు, ఎల్లారెడ్డిపేట మండల లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేకే ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఐకెపి సెంటర్లో అవి తడిసి రైతులు ఇబ్బందులకు గురి అయినా మాట వాస్తవమేనని స్పష్టం చేశారు.వ్యవసాయం దండుగా కాదు ఓ పండుగ అని చెప్పి ఆరోజు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత కరెంటు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేశారని ఆయన గుర్తు చేశారు.తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని అనంతరం ఏకకాలంలో



రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సి ఎం రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు.అతివృష్టి అనావృష్టి వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరం పరిహారం ఇస్తూ సన్న బియ్యం పండించిన రైతులకు ప్రోత్సాహకంగా బోనస్ ఇస్తూ పండించిన ప్రతి గింజను కొనేదిశగా ప్రయత్నం చేస్తుంది అన్నారు.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పుణ్యం వల్ల రైసు మిల్లర్లతో లేబర్లతో ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి రైతుల అండదండలతో ముందుకు నడుస్తూ ప్రభుత్వం రైతుల పక్షాన నిలుస్తుంది వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన నాలుగు ఐదు రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేయడం జరుగుతుందన్నారు.రాజకీయ నాయకులు కొందరు.ఓర్వలేక రకరకాల రాధాంతాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని నాయకులు రైతుల రూపంలో రోడ్లపైకి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు ఆందోళనలు చేస్తున్నారని వారు పన్నిన పన్నాగాలు ఒక్కొక్కటిగా అక్కడక్కడ బయటకు వస్తున్నాయని వారి మాటలను రైతులు పెడచెవిన పెట్టాలని లొంగిపోవద్దని నిజంగా రైతులు ఆందోళన చేస్తే రైతులకు విజ్ఞప్తి చేస్తాం అవసరమైతే దండం పెడతాం ఆందోళనలను విరమింప చేస్తామన్నారు, రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెస్తే అకాల వర్షాలకు నాని నా మొలకెత్తిన ప్రభుత్వం బాధ్యతగా ప్రతి గింజ కొని తీరుతామని రైతులు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు దండం పెట్టి చెప్తున్నట్లు కేకే మహేందర్ రెడ్డి ప్రకటించారు.ఆయన వెంట ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్ షకీల్ రైతులు ఉన్నారు.

# బాల్క సుమన్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ ఆసంపెల్లి నరేష్ తీవ్ర ఖండన

**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

ప్రభుత్వ కార్యాలయాలు, రైల్వే లైన్లు ధ్వంసం చేయమని పిలుపు ఇవ్వడం ప్రమాదకరం, ప్రజాస్వామ్యానికి విరుద్ధం ప్రజా మద్దతు లేక హింసాత్మక రాజకీయాలకు భారాస నేతల పిలుపు బాల్క సుమన్ వ్యాఖ్యలపై సుమోటోగా కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ భారాస మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఇటీవల నిర్వహించిన పార్టీ సమావేశంలో చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని చెన్నూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ ఆసంపెల్లి నరేష్ అన్నారు.ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీలు ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేయడం సహజమని, కానీ ప్రజలను హింసాత్మక చర్యలకు ప్రేరేపించడం, ప్రభుత్వ కార్యాలయాలు కాలబెట్టాలని పిలుపునివ్వడం, రైల్వే పట్టాలు ధ్వంసం చేయాలని రెచ్చగొట్టడం, జైళ్లకు వెళ్లాలని ప్రోత్సహించడం వంటి వ్యాఖ్యలు అత్యంత ప్రమాదకరమైనవి, బాధ్యతారాహిత్యమైనవని పేర్కొన్నారు.రైతుల సమస్యలపై పోరాటం పేరుతో ప్రజల్లో భయం, అశాంతి సృష్టించేలా మాట్లాడటం ఒక మాజీ ప్రజాప్రతినిధికి తగదన్నారు. ముఖ్యంగా "మిలిటెంట్ యాక్టివిటీస్ చేయాలి", "జీఎం ఆఫీస్ కాలబెట్టండి", "సింగరేణి భవన్ ను తగలబెట్టండి", "రైల్వే లైన్‌లు కోసిపడేయండి", "జైలుకు వెళ్లండి -- హీరోలు అవు తారు" వంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య పోరాటానికి సంబంధిం చినవి కావన్నారు. ఇవి నేరాలకు బహిరంగ ప్రేరేపణగా పరిగణించబడే తీవ్రమైన వ్యాఖ్యలని తెలిపారు.ప్రజా సమస్యలపై పోరాటం చేయాలంటే ప్రజల విశ్వాసం, నైతిక బలం అవసరమని కానీ ప్రజలు తమ కార్యక్రమాలకు రావడం లేదని స్వయంగా అంగీకరిస్తూ, కార్యకర్తలను హింసాత్మక చర్యలకు ప్రేరేపించడం భారాస పార్టీ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రైతుల కోసం నిజాయితీగా పోరాడే వారు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తారు గానీ యువతను జైళ్లకు పంపించే రాజకీయాలు చేయరని సూచించారు.రైల్వే పట్టాలు ధ్వంసం చేయాలని పిలుపునివ్వడం అత్యంత ప్రమాదకరమని, రైల్వే వ్యవస్థ లక్షలాది మంది ప్రజల ప్రాణాలకు సంబంధించిన.



# ఆసరా పెన్షన్ లపై ఇంటింట సర్వే నిర్వహించాలి



## ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి

**వాస్తవం : సిరిసిల్ల**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల అనుసారంగా నిర్వహిస్తున్న ఆసరా పెన్షన్లను సర్వేచేయాలని, ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఫోటో తీసుకోవాలని, మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని, మైకు ద్వారా లబ్ధిదారులకు తెలియజేయాలని, పెన్షన్ దారులకు ఇబ్బందులు జరగకుండా పెన్షన్ పోకుండా చూసే బాధ్యతలు చేపట్టాలని మున్సిపల్ అధికారి రామ్మోహన్ కి బుధవారం సిరిసిల్ల పట్టణ సౌర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్ కలిసి వినతి పత్రం సమర్పించారు.అర్హులైన పెన్షన్ దారునికి ఇబ్బంది కాకుండా ఇంటింటా సర్వే నిర్వహించాలని, అనివార్యంగా సర్వేలో లేని సమయంలో ప్రత్యేక కౌంటర్లు నమోదు చేసుకునేలా ఏర్పాటు చేయాలని కోరారు.పౌర సంక్షేమ సమితి ఉపాధ్యక్షులు కుసుమ గణేష్, సహాయ కార్యదర్శి చిప్ప దేవదాస్, కోశాధికారి పోసు రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

# ముప్కాల్ పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్

**వాస్తవం : ముప్కాల్**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య బుధవారం రోజు ముప్కాల్ మండల కేంద్రంలో నిర్మితమౌతున్న నూతన పోలీస్ స్టేషన్ భవన పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, సౌకర్యాల ఏర్పాటు తదితర అంశాలను స్థానిక అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ పోలీస్ స్టేషన్ భవనం ప్రజలకు సులభంగా చేరుకునే విధంగా, ఆధునిక సౌకర్యాలతో నిర్మించబడాలని వారికి సూచించారు. భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ సిబ్బందికి అవసరమైన కార్యాలయ గదులు, రిసెప్షన్ సెంటర్, రికార్డు గదులు, మహిళా సిబ్బంది కోసం ప్రత్యేక సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై కూడా కమిషనర్





ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏసిపి జె.వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి, సీసీ ఆర్ బి ఇన్స్పెక్టర్ ఆర్.అంజయ్య , ముప్కాల్ ఎస్.ఐ కె.కిరణ్ పాల్ పాల్గొన్నారు..



# మంచిర్యాల జిల్లా చెన్నూర్ లయన్ జాడి తిరుపతికి ప్రతిష్టాత్మక బెస్ట్ జెడ్ సి అవార్డు



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

సమాజ సేవలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థాగత బలోపేతంలో విశేష కృషి చేసినందుకు గాను జోన్ చైర్‌పర్సన్ (జెడ్ సి) లయన్ జాడి తిరుపతి ప్రతిష్టాత్మక "బెస్ట్ జెడ్ సి" అవార్డును అందుకున్నారు. ఇటీవల జరిగిన లయన్స్ క్లబ్ వేదుకల్లో భాగంగా, ఎండి 320 జి రియల్టీ కోఆర్డినేటర్ చిట్టి ప్ర కాష్ రావు మరియు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, ఇంపాక్ట్ ఫౌండేషన్ అధినేత గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆయన ఈ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. సేవా ప్రస్థానంలో మరో మైలురాయి. తన జోన్ పరిధిలోని వివిధ లయన్స్ క్లబ్‌లను సమర్థవంతంగా సమన్వయం చేస్తూ, నిరుపేదలకు వైద్య శిబిరాలు, విద్యా సాయం పర్యావరణ పరిరక్షణ వంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను జాడి తిరుపతి విజయవంతంగా నిర్వహించారు. ఆయన చూపిన అద్భుతమైన నాయకత్వ ప్రతిభను నిరంతర సేవలను గుర్తిస్తూ మేనేజ్‌మెంట్ ఈ అవార్డును ప్రకటించింది. ప్రముఖుల ప్రశంసలు. ఈ సందర్భంగా అవార్డు బహూకరించిన చిట్టి ప్రకాష్ రావు గంప నాగేశ్వరరావు మాట్లాడుతూ... జాడి తిరుపతి లాంటి నిబద్ధత గల నాయకులు సమాజానికి ఎంతో అవసరమని కొనియాడారు. ఆయన సేవలు మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ప్రశంసించారు. ఈ ఘన విజయం పట్ల లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు మరియు హితైషులు జాడి తిరుపతి కి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# జాతర ఆవరణంలో పబ్లిక్ టాయిలెట్‌కు సన్నహాలు



వాస్తవం : అందోల్

జోగిపేట జోగినాథ్ జాతర ఆవరణలో పబ్లిక్ టాయిలెట్ కు సన్నాహాలు చేస్తున్నారు. జాతర సమయంలో జోగినాథుని గుట్ట ఆవరణలో ఎలాంటి టాయిలెట్ లేకపోవడంతో పబ్లిక్ తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి చిట్టిబాబులు దానికి అనువైన స్థలాన్ని జోగినాధుని గుట్ట ప్రాంతంలో చూశారు. అక్కడ కొద్ది రోజుల్లోనే పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని వారు మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒకటో వాడు కౌన్సిలర్ అరుణ్ కుమార్ , కౌన్సిలర్లు రాజశేఖర్ , శ్రీకాంత్ , నాగరాజు, దుర్గేష్, సైలాన్, కో ఆప్షన్ సభ్యులు పిట్ల లక్ష్మణ్ , డేవిడ్ ,గుడి పూజారి సిద్దేశ్వర్, ఏఈ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వేలాలలో ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లు వెరిఫికేషన్



వాస్తవం : జైపూర్

జైపూర్ మండలం వేలాల గ్రామపంచాయతీలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఫైనల్ బిల్లుల వెరిఫికేషన్‌ను శుక్రవారం అధికారులు పూర్తి చేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్ దేగ స్వప్న నగేష్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఆజు కాంక్ష ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి బిల్లులను వెరిఫై చేశారు. పారదర్శకంగా పరిశీలన పథకం కింద నిర్మాణం పూర్తి చేసుకున్న ఇళ్లను అధికారులు ఒక్కొక్కటిగా పరిశీలించారు. నిర్మాణ నాణ్యత, స్టేజ్ వారీగా జరిగిన పనులను ఫోటోలు, జియో-ట్యాగింగ్ ద్వారా సరిచూశారు. అర్హులైన లబ్ధిదారులకు త్వరలోనే ఫైనల్ బిల్లు మంజూరు చేసి నిధులు విడుదల చేస్తామని ఆజు కాంక్ష తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా వెరిఫికేషన్ చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి రాకేష్ వివరించారు. సర్పంచ్ హామీ ఈ సందర్భంగా సర్పంచ్ దేగ స్వప్న నగేష్ మాట్లాడుతూ.. "వేలాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరుకుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సాయం అందేలా గ్రామపంచాయతీ చొరవ తీసుకుంటుంది. బిల్లుల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షిస్తున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రకాష్, బ్లేస్సిలకు గవర్నర్ సంయుక్త కార్యదర్శి అభినందనలు



వాస్తవం : కోనరావుపేట

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు కోసం కృషి చేస్తున్న కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ప్రకృతి ప్రకాష్, బ్లెసిలను గవర్నర్ సంయుక్త కార్యదర్శి శశికిరణాచారి అభినందించారు. విత్తన బంతుల తయారీ ద్వారా గ్రీన్ కవర్ పెంపుకు వారు చేస్తున్న సేవలను ప్రశంసించారు. బుధవారం లోక్ భవన్‌లోని సుధర్మ కార్యాలయంలో ప్రకృతి ప్రకాష్, బ్లెసిలు సంయుక్త కార్యదర్శిని కలిసి తమ కార్యకలాపాలను వివరించారు. పచ్చదనం పెంపు కోసం తాము తయారు చేసిన విత్తన బంతులను ఆయనకు చూపించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు అంకిత భావంతో పనిచేస్తున్న వారిని సంయుక్త కార్యదర్శి శశికిరణాచారి మెమెంటో,శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం పాల్గొన్నారు.

# పల్లెవెలుగు పునరుద్ధరణకు మంత్రికి వినతి సానుకూలంగా స్పందించిన మంత్రి వివేక్ వెంకట స్వామి



వాస్తవం : జైపూర్

హయాంలో నిలిచిపోయిన మంచిర్యాల-చెన్నూరు ఆర్డినరీ (పల్లెవెలుగు) బస్సు సర్వీసును తిరిగి ప్రారంభించాలని యూత్ కాంగ్రెస్ చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. 14 గ్రామాల ప్రజలకు ఉపశమనం మంచిర్యాల నుంచి నర్వా, జైపూర్, పెగడపల్లి, గంగిపెల్లి, బేజాల, షెట్టపల్లి, మద్దులపల్లి, నర్సింగాపూర్, కుందారం, ఎల్కంటి క్రాసింగ్, వెలాల, గోపాలపూర్, పౌనూర్, శివ్వారం మీదుగా చెన్నూరు వరకు ఈ బస్సు నడిచేదని ఇలియాజుద్దీన్ తెలిపారు. ఉదయం చెన్నూరు నుంచి మంచిర్యాలకు, సాయంత్రం మంచిర్యాల నుంచి చెన్నూరుకు పల్లెవెలుగు సర్వీసును పునఃప్రారంభిస్తే వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, రోగులకు ఉపశమనం కలుగుతుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో ఈ సర్వీసు నిలిచిపోవడంతో గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మంత్రి సానుకూలం వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత డిపో మేనేజర్‌తో మాట్లాడి సర్వీసు పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం. "ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం" : ఇలియాజుద్దీన్ ఈ సందర్భంగా ఇలియాజుద్దీన్ మాట్లాడుతూ.. "ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోంది. గ్రామీణ రవాణా సౌకర్యం లేక విద్యార్థులు, పేషెంట్లు ఇబ్బంది పడుతున్నారు. మంత్రి వివేక్ గారు వెంటనే స్పందించడం సంతోషం. సమస్య పరిష్కారం అయ్యేవరకు కృషి చేస్తాం" అని అన్నారు.

# శ్రీ పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



వాస్తవం : వేములవాడ

వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముదిరాజ్ కులస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై వివోఏల నిరవధిక సమ్మె

వాస్తవం : ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండల కేంద్రంలో వివోఏల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం 10వ రోజుకు చేరింది.వివోఏలు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గ్రామీణ మహిళా సంఘాల బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న తమను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వివోఏల నెలకు 20వేల కనీస వేతనం చెల్లించాలని, పని భారం తగ్గించాలని, సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, వివోఏలకు సాధారణ ఆరోగ్య భీమా, రెండు లక్షలు, ప్రభుత్వం తరఫున ఇవ్వాలని, హెచ్ ఆర్ పాలసీ, కల్పించాలని. ఈ సందర్భంగా మండల వివోఏల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు బ్యాంక్ లింకేజీ రుణాలు పెంచడంలోనూ రికార్డుల నిర్వహణలోనూ తాము కీలక పాత్ర పోషిస్తున్నామని గుర్తు చేశారు.చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని స్థానిక అధికారులకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వీ వో ఏ ల అధ్యక్షురాలు గొడుగు బాల లక్ష్మి కార్య దర్శి బంగారు అంజలి కోశాధికారి మహంకాళి ఉమారాని అన్ని గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.



# వడ్లు కొనాలని రైతుల రాస్తారోకో



వాస్తవం : చందుర్తి

ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కాంటాకు సిద్ధం అయినప్పటికీ నిర్వాహకులు కాంటాలు వేయడం లేదని రైతులు రోడ్డెక్కారు. వడ్లు కొనాలి.... అధికారులు రావాలి... అంటూ చందుర్తి మండలం మల్యాల బస్టాండ్ వద్ద రైతులు బుధవారం ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. రోహిణి కార్తె ప్రవేశించడంతో వర్షాలు కురుస్తున్నాయని అధికారులు హమాలీలు, లారీలను సిద్ధం చేసి వడ్లను కొనాలని డిమాండ్ చేశారు. వేములవాడ–కోరుట్ల ప్రధాన రహదారి మల్యాల వద్ద రాస్తారోకో నిర్వహించడంతో రాకపోకలకు స్తంభించింది.చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తరలివచ్చి రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులతో మాట్లాడి వెంటనే కాంటలు వేసేందుకు చర్యలు చేపడుతామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# పంట అవశేషాలను కాల్చొద్దు

వాస్తవం : శంకరపట్నం

వరి పంట కోత తర్వాత మిగిలే కొయ్యలు వ్యర్థాలను కాల్చడం వల్ల నేల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుంది. వాటిని పొలంలోనే కలియ దున్నడం వల్ల భూసారం పెరుగుతుందని వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు సూచించారు. శంకరపట్నం మండలంలోని ముత్తారం, కేశవపట్నం, మక్త, లింగాపూర్ గ్రామాలలో బుధవారం వ్యవసాయ విస్తరణ అధికారులు పంట అవశేషాలను కాల్చడం వలన జరిగే అనర్థాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల భూసారం దెబ్బ తినడంతో పాటు పర్యావరణానికి తీవ్ర ముప్పు. రోటవేటర్ యంత్రాల ద్వారా పంట అవశేషాలను భూమిలోకి కలియ దున్ని సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా వేస్ట్ డికంపోజర్లను వాడి సేంద్రియ ఎరువుగా మార్చుకోవచ్చని రైతులకు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986, తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 27, తేదీ 10 --7-- 2017 ప్రకారము పంట అవశేషాలను బహిరంగంగా కాల్చిన యెడల 5 వేలు రూపాయలు నుండి 25 వేలు వరకు జరిమానా విధించబడును. రైతులందరూ కూడా పంట అవశేషాలను దహనం చేసి నేల ఆరోగ్యాన్ని పర్యావరణ ఆరోగ్యాన్ని , ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా రైతులకు వ్యవసాయ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సునంద, స్రవంతి, కీర్తన, తిరుపతి, రైతులు పాల్గొన్నారు.



# తెలంగాణ పోలీస్‌కు జాతీయ స్థాయిలో కీర్తి తెచ్చిన కమాన్‌పూర్ పి.సి శ్రీలత కూరపాటి



వాస్తవం : రామగిరి

వచ్చేర్ స్టేడియం,మధుబన్,కర్నాల్ లో మే 23 నుండి 27 వరకు జరిగిన 3వ ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ యోగాసన పోటీలలో తెలంగాణ పోలీస్ తరపున పాల్గొన్న కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్,గోదావరిఖని సబ్ డివిజన్,రామగుండం పోలీస్ కమిషనరేట్ కు చెందిన పి.సి శ్రీలత కూరపాటి కాంస్య పతకం సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.తెలంగాణ నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఏకైక అథ్లెట్ శ్రీలత.గతంలో సైబరాబాద్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా బహుమతులు సాధించిన శ్రీలత,ఈసారి జాతీయ స్థాయిలో పతకం గెలుచుకుని తెలంగాణ పోలీస్ పేరును అగ్రస్థానంలో నిలిపారు.శ్రీలత విజయాన్ని రామగుండం కమిషనరేట్ అధికారులు అభినందించారు.ఆమె కృషి,క్రమశిక్షణ యువతకు ఆదర్శప్రాయమని అన్నారు.

# అంగన్వాడీ టీచర్ పదవీ విరమణ

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

బుధవారం రోజున ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఏడవ అంగన్వాడి సెంటర్లో విధులు నిర్వహించిన మల్లారం సులోచన అంగన్వాడి టీచర్ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో సుజాత , ఎంపీడీవో సత్తయ్య గారు, గ్రామ సర్పంచ్ ఎలగందుల నరసింహులు, నారాయణపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలగందుల దేవ రాజు, వార్డ్ మెంబర్లు అంతేర్పుల గోపాల్, ఎలగందుల అంజలి, అంగన్వాడి టీచర్లు ,ఆయాలు, గ్రామ పెద్దలు అంతేర్పుల బాలయ్య, అంతేర్పుల తిరుపతి మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొని ఆమె చేసిన సేవలను కొనియాడి సాల్వతో ఘనంగా సన్మానించడం జరిగింది.



# ప్రశాంత్ నగర్‌లో ఈగల బెడద నివారణకు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం

వాస్తవం : రామగిరి

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ప్రశాంత్ నగర్‌లో ఈగల బెడద తీవ్రంగా ఉండటంతో,ప్రజలకు కొంత ఉపశమనం కలిగించేందుకు గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో ఈరోజు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రశాంత్ నగర్‌లోని ప్రతి వీధి,ప్రతి ఇంటి పరిసర ప్రాంతాలను గ్రామపంచాయతీ సిబ్బందితో పరిశుభ్రం చేయించి,బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగింది.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఈగలు,దోమల బెడద వల్ల వ్యాపించే వైరల్ బ్యాక్టీరియా సంబంధిత వ్యాధుల నుండి ప్రజలను రక్షించడం.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో కొంత ఉపశమనం కలుగుతుందని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి తెలిపారు.గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి సహకరించి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామపంచాయతీ అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో డా.దేవేందర్,ఆశా వర్కర్ స్వప్న,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.






# రక్త మోడుతున్న రహదారి, ప్రమాదాలకు నెలవు పందిళ్ల బ్రిడ్జి

### వరుస ప్రమాదాలు, గాల్లో కలిసిపోతున్న ప్రాణాలు
### కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కానరాని రక్షణ కంచెలు





వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ నుండి సిద్దిపేట వరకు ఉన్న రహదారిపై ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గత మూడు నెలల్లోనే హుస్నాబాద్ ముల్కనూర్ ప్రధాన రహదారిపై ఎందరో రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడ్డారు. కాగా ఎక్కువగా ప్రమాదాలు హుస్నాబాద్ - పందిళ్ళ మధ్య జరుగుతూ ఉండడంతో ప్రమాదాలకు నెలవుగా పందిళ్ల బ్రిడ్జి మారుతోంది. మే నెలలో బ్రిడ్జి పైన మరియు బ్రిడ్జికి సమీపంలో జరిగిన వేరు వేరు ప్రమాదాలలో ఇద్దరు మరణించగా మరొకరు అచేతనావస్తలో ఉండి తీవ్ర గాయాలై కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ప్రమాదాలకు కారణం సరైన రక్షణ చర్యలు తీసుకోకపో వడమేనని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జిని ఎత్తుగా నిర్మించినప్పుడు రహదారికి భద్రతగా ఇరువైపులా రక్షణ కవచనాలు( రెయిలింగ్) ఏర్పాటు చేయాలి. కానీ ఇవేవీ అక్కడ కానరావడం లేదు. హుస్నాబాద్ మండలంలోని రాములపల్లి గ్రామానికి చెందిన గంధం శ్రీధర్ హైదరాబాదులోని సాఫ్ట్ వేర్ కంపెనీలో జాబ్ చేస్తుంటాడు. మే 4 తెల్లవారుజామున హైదరాబాదు నుండి స్వ గ్రామమైన రాములపల్లికి శుభకార్యం నిమిత్తం భార్య,కుమారునితో కలిసి  వస్తుండగా 13 కిలోమీటర్లు అయితే ఇంటికి క్షేమంగా చేరుకునేవారే. కానీ హుస్నాబాద్ కు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పుడే పందిళ్ళ బ్రిడ్జి దాటిన మరుక్షణమే ఎడమవైపున ఉన్న పొలాల్లోకి కారు దూసుకెల్లి పల్టీలు కొట్టి నుజ్జు నుజ్జు అయ్యింది.రెయిలింగ్ ఉన్నట్లయితే బ్రతికే వారే. ఈ ఘోర కారు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. కానీ శ్రీధర్ కుమారుడు ఎక్కువగా గాయపడడంతో మృత్యువుతో పోరాడి వారం రోజుల అనంతరం మృతి చెందాడు.మే 20 న హుస్నాబాద్ పట్టణ వాస్తవ్యుడైన జిల్లా చంద్రశేఖర్ పందిళ్లకు ఓ పని నిమిత్తం వెళ్తుండగా పందిళ్ళ బ్రిడ్జి పైకి రాగానే వెనుక నుండి వేగంగా వస్తున్న కారు వేగంగా ఢీకొట్టడంతో 200 మీటర్లు ఈడ్చుకెళ్లిన అనంతరం ఎగిరి పడడంతో తీవ్ర రక్తస్రావం జరిగే అక్కడికక్కడే మృతి చెందాడు. స్పీడ్ బ్రేకర్లు ఉన్నట్లయితే చంద్రశేఖర్ కూడా బ్రతకడానికి అవకాశం ఉండేది. ఈ రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు ఘోరమైనవి కావడం గమనార్హం. ఇక హుస్నాబాద్ పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన స్వప్న అనే దివ్యాంగురాలైన అవివాహితకు ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు చక్రాల జూపిటర్ వాహనాన్ని పంపిణీ చేసింది. ఈ వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మే 27, బుధవారం రోజున ఉదయం సిద్దిపేటకు తన యొక్క అక్క కొడుకైన వంశీని తోడుగా తీసుకు వెళ్తున్న సమయంలో సుమారు ఉదయం గం. 9 ప్రాంతంలో బ్రిడ్జికి సమీపంలోకి రాగానే వెనుక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనదారుడు వెనక నుండి ఢీకొట్టడంతో అదుపుతప్పి ఇరువురు ప్రధాన రహదారిపై పడ్డారు. ఇందులో వంశీకి స్వల్ప గాయాలు కాగా స్వప్నకు తీవ్ర గాయాలై చెవులు, ముక్కు నుండి తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. కానీ పరిస్థితి అక్కడ కూడా విషమించిందని సమాచారం. ఇలా తరచూ ప్రమాదాలు సంభవిస్తూ ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. స్పష్టంగా కనిపిస్తున్న కాంట్రాక్టర్ లోపం కొత్తగా నిర్మించిన బ్రిడ్జిపై ప్రమాదాలు జరగకుండా వాహనదారుల భద్రత కోసం చర్యలు చేపట్టాలి. హెచ్చరిక బోర్డులు, సైన్ బోర్డులు బ్రిడ్జికి ఇరువైపులా వేగ పరిమితి సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలి. వాహనాలు ఎదురెదురుగా ఢీకొనకుండా వంతెన పక్కన నుంచి కింద పడకుండా బలమైన డివైడర్లు, సైడ్ వాల్ నిర్మించాలి. బ్రిడ్జిపై అతివేగాన్ని నియంత్రించడానికి  బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. కానీ ఇవేవీ కానరావడం లేదు. బ్రిడ్జి పై నుండి కారు గాని ద్విచక్ర వాహనం గాని ఒక పక్కకు వెళ్లాలంటే ఎత్తు నుండి కింద పడాల్సిందే. లేదా తీవ్ర గాయాల పాలు కావాల్సిందే. వాహనాలు రోడ్డు పక్కకు దూసుకెల్లకుండా రక్షణగా క్రాష్ బారియర్స్ ఏర్పాటు చేయకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి.బ్రిడ్జి నిర్మాణం చేపట్టి నెలలవుతున్నా కూడా ఇంతవరకు రక్షణ చర్యలు చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నది. తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్న కూడా సదరు కాంట్రాక్టర్ కు చీమ కుట్టినట్లు కూడా కావడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ప్రమాదాలకు, రక్షణ చర్యలు చేపట్టకపోవడానికి  కారణమైన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



వాస్తవం : జైపూర్

ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు, మండల తహసీల్దార్ వనజ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎకరానికి 25 క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని, ఈసారి 28 నుండి 32 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ప్రతి సంవత్సరం కొనుగోలు లక్ష్యం పూర్తి అయ్యేదని, ఈ సంవత్సరం 4వ తేదీ వరకు 1 లక్ష 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమంలో భాగంగా పెద్దపల్లి లో 2 గోదాములు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, పశ్చిమ బెంగాల్ లో జరిగిన ఎన్నికల నేపథ్యంలో హమాలీల కొరత ఏర్పడినందున స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడగా లారీలను అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని, 10 ఇసుక లారీలను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఆందోళన చేపట్టే దిశగా రెచ్చగొడుతున్నారని, పార్టీలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో పంట ఆలస్యంగా వస్తుందని, ఆయా ప్రాంతాల రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయల సన్న రకం వడ్ల బోనస్, గృహ జ్యోతి, ఇతర పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 51 వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 36 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలంలో గల సుముఖ గోదాములో 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసే అవకాశం ఉందని, 50 మంది హమాలీలు పనిచేస్తున్నారని, రైస్ మిల్లులు, గోదాముల వద్ద ధాన్యం ప్రక్రియ వేగంగా జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 62 శాతం ట్యాబ్ ఎంట్రీ జరిగిందని, సంబంధిత రైతుల ఖాతాలలో 48 గంటలలో నగదు జమ చేయడం జరుగుతుందని, 3 రోజులలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొక్కజొన్న పంట కొనుగోలు లక్ష్యం 8 వేల 700 మెట్రిక్ టన్నులు కాగా ఇంకా 3 వేల మెట్రిక్ టన్నుల పంట కొనుగోలు చేయవలసి ఉందని, 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రావలసి ఉందని తెలిపారు. గత సంవత్సరం జూన్ 6వ తేదీన ధాన్యం ప్రక్రియ పూర్తి కాగా ఈసారి మరింత ముందుగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అంతకుముందు జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్ తో కలిసి జైపూర్ మండలం టేకుమట్ల లోని కొనుగోలు కేంద్రం, బాలాజీ గోదాము, షెట్ పల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందారం లోని వరలక్ష్మి రైస్ మిల్, సుముఖ గోదాములను సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# బాల్క సుమన్ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యమైనవి

## హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్

వాస్తవం : హుస్నాబాద్
బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన మిలిటెంట్ యాక్టివిటీ వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుని తక్షణమే అరెస్ట్ చేయాలని మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో యువతను, ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయని అన్నారు. నిరసనలు, ధర్నాలు వంటి కార్యక్రమాలను మానుకుని ఉద్యమాల బాట పట్టాలని, మిలిటెంట్ తరహా కార్యక్రమాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం, సింగరేణి భవనాలను కూల్చివేయడం, రైలు పట్టాలను విరగొట్టాలని వ్యాఖ్యానించడం ద్వారా కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి వ్యాఖ్యలు రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశా



రు. బాల్క సుమన్ మాట్లాడిన వీడియోలు, పత్రిక క్లిప్పింగులను ఫిర్యాదుకు జత చేసి హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో అందజేశామని తెలిపారు. ఈ వ్యవహారంపై సుమోటోగా కేసు నమోదు చేసి రాష్ట్ర డీజీపీ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ వ్యాఖ్యలపై సమాధానం చెప్పాలని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, బాల్క సుమన్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో స్థానిక కౌన్సిలర్ పూదరి వరప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బూరుగు కృష్ణస్వామి, పున్న సది, మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్, గుగులోతు రాజు నాయక్, పున్న రంజిత్, దినేష్, భాస్కర్ నాయక్ ఉన్నారు.

# ఐఎంఎస్ భవన పనుల్లో వేగం పెంచాలి



## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనుల పరిశీలన

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) భవన నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అన్ని గదులు పరిశీలించి..ఎప్పటిలోగా పూర్తి అవుతాయో ఆరా తీశారు. పనుల పురోగతిని నిత్యం పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. భవన పనులను వచ్చే నెల జూన్ 10వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్ డీఓ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ మహేష్ కుమార్, పీఆర్ డీఈఈ శ్రీనివాస్, ఏఈ సతీష్ తదితరులు ఉన్నారు.

# సాహిత్య పురస్కారం ప్రదానం

వాస్తవం : చందుర్తి
ప్రముఖ కవి, రచయిత, బహుభాషా వేత్త డాక్టర్ పెరక రాజుకు సామాజిక చైతన్యంతో కూడిన రచనలకు సాహిత్య రంగంలో కనబరుస్తున్న ప్రతిభకు గుర్తింపుగా "విశ్వవిఖ్యాత సాహిత్య శిరోమణి పురస్కారం -- 2026" పురస్కారాన్ని హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయంలో బుధవారం ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందించారు. కూలీ, రైతు కుటుంబ నేపథ్యానికి చెందిన డా. పెరుక రాజు ప్రస్తుతం దేశ రక్షణ శాఖ ఆర్మీ విభాగంలో జూనియర్ అధికారి హోదాలో సేవలందిస్తున్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలనే లక్ష్యంతో "మై గిఫ్ట్"



అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి సేవలందిస్తున్నారు. ఈ ఏడాదిలోనే డా. పెరుక రాజు ప్రతిష్ఠాత్మకమైన తొమ్మిది పురస్కారాలు అందుకొని, అనేక గౌరవాలు, గుర్తింపులు సొంతం చేసుకున్నారు.

# పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ సి. ఎన్. రెడ్డి



వాస్తవం : జూబ్లీహిల్స్
జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా రహమత్ నగర్ డివిజన్( జూబ్లీహిల్స్ నియోజకవర్గం)ఎస్. పి. ఆర్ హిల్స్‌లో నిర్వహిస్తున్న ఈద్గా పనులను రహమత్ నగర్ మాజీ కార్పొరేటర్ సి .ఎన్. రెడ్డి, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ"బక్రీద్ పండుగ ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన పండుగ. ప్రతి ఒక్కరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రార్థనలు చేసుకునేలా ఈద్గా లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలందరికీ బక్రీద్ పండుగ (గురువారం జరుపుకునే) శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, స్థానికులు ,వర్క్ ఇన్‌స్పెక్టర్ వణీధర్ పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

## ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి

## బాన్సువాడలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జిల్లా ప్రశిక్షణ కార్యశాల

## హాజరైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు

వాస్తవం : కామారెడ్డి ప్రతినిధి
తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని, ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. బాన్సువాడలో రెండు రోజుల పాటు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జిల్లా ప్రశిక్షణ కార్యక్రమం నిర్వహించగా ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. భారతదేశానికి 12 సంవత్సరాల పాటు ఎక్కువ సంవత్సరాలు నరేంద్ర మోడీ



పాలించారని అన్నారు. బాన్సువాడలో ఇటీవల జరిగిన సంఘటనలో ఏదైనా ఉంటే రాజకీయంగా అడ్డుకోవాలి కానీ కేసులు బనాయించడం సరికాదని హెచ్చరించారు. జాతీయ రహదారులను బాగు చేసి, జహీరాబాద్ లో ఇండస్ట్రీ తీసుకొచ్చిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆయుష్మాన్ భారత్ ఫసల్ బీమా యోజన తదితర వాటిని తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి అమలులో విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వం అధికారులుగా పనిచేసే రిటైర్ అయిన వారికి బెనిఫిట్స్ అందించడంలో ప్రభుత్వం విఫలం కావడంతో కొన్ని కుటుంబాలు రోడ్డున పడటంతో పాటు పలువురు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులకు ఒకటవ తేదీన జీతాలు అందిస్తామని తెలపడం పట్ల ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు చేసింది ఏమిటని ప్రశ్నించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. అమాయకులపై పలు కేసులు పెట్టి జైల్లో పెట్టడం సరైన చర్య కాదన్నారు. అణిచివేత చర్యలతో భారతీయ జనతా పార్టీని అడ్డుకోలేరన్నారు. ఇటీవల బాన్సువాడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ పుంజుకుందని సర్పంచ్ కౌన్సిలర్ స్థానాల్లో గెలుపొంది సత్తా చాటిందన్నారు. గతంలో 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమి లేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు కమిషన్ల కోసమే పనిచేస్తున్నాయి తప్ప ప్రజలకు చేసింది ఏం లేదన్నారు. రెండు రోజుల పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న విషయాలను ఆచరణలో పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఇప్పుడే గుర్తు చేసిందని చిన్నం రాజులు, మాజీ ఎమ్మెల్యే అరుణతార, లక్ష్మీనారాయణ, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.